క్లుప్తంగా

వైభవంగా శ్రీలక్ష్మీగణపతి కల్యాణం


జూలూరుపాడు: శ్రీ లక్ష్మీ గణపతి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

జూలూరుపాడు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జూలూరుపాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం రాత్రి శ్రీ గణపతి కల్యాణాన్ని వేదపండితులు పురాణం శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిపించారు. శ్రీసీతారామాలయంలో, గుండెపుడి శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ మండపంలో గురువారం శ్రీ గణేష్ స్వామి కల్యాణం, హోమం నిర్వహించారు.

వీరభద్రానికి జాతీయ అవార్డు


మాట్లాడుతున్న రజాక్

సింగరేణి(కొత్తగూడెం): బహుజన సాహిత్య అకాడమి కార్మిక రత్న జాతీయ అవార్డుకు బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రీజియన్ సెక్రటరీ, ఎంపీటీసీ కూసన వీరభద్రం ఎంపికయ్యారని, ఆ సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. గురువారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ అవార్డు అక్టోబర్ 15న న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో గోపు కుమారస్వామి, నిమ్మల రాజేశ్వరరరావు, చిలుక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, ఎస్కె గౌస్, ఎండీ సత్తార్ పాషా, శనిగరపు శంకర్, నరేష్ పాల్గొన్నారు.

రేపు జేడీ కార్యాలయం ముట్టడి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు


పాల్వంచరూరల్: అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జేడీ కార్యాలయాన్ని (పశు సంవర్ధకశాఖ) ముట్టడి చేయనున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి యాకయ్య తెలిపారు. ఈ మేరకు ప్రచార కరపత్రాలను గురువారం పాండురంగాపురం గ్రామంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్గం అంకయ్య, వైస్ఎంపీపీ మార్గం గురవయ్య, గ్రామ అధ్యక్షుడు మన్నెం రాంబాబు, పెద్దమ్మ తల్లి గుడి డైరెక్టర్ అడెపు చిన్నవెంకట్రామయ్య, గుండాల వెంకటనారాయణ, రాజశేఖర్, వీర్రాజు, సురేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

జీతాలు పెంచాలి


తహసీల్ వద్ద సమ్మె చేస్తున ఆశా కార్యకర్తలు

టేకులపల్లి: సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషకాలు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో హైమావతి, మజహరి, చైతన్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మె ప్రారంభం


మాట్లాడుతున్న నబీ

ఇల్లెందురూరల్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన వర్కర్లు గురువారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రకటించిన వేతనాన్ని ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, రెండు వంటగ్యాస్ సిలెండర్లు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదమ్మ, కుమారి, రాములమ్మ, లక్ష్మి, సుచిత్ర, పద్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

తల్లి చెంతకు తనయుడు

11 రోజులుగా విశేష పూజలందుకున్న వినాయకుడికి గురువారం ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో చివరిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ విగ్రహాలను గంగమ్మతల్లి ఒడిలో నిమజ్జనం చేశారు. గణపతి బప్పా మోరియా.. జై బోలో.. గణేష్ మహరాజ్‌కీ జై.. అంటూ వీధులన్నీ మార్మోగాయి. ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణేష్ లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. అనంతరం విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో మేళతాళాలతో వినాయకుడి విగ్రహాలను శోభాయాత్ర ద్వారా స్థానిక చెరువులు, కుంటలు, భద్రాచలం వద్ద గోదావరి నదిలో నిమజ్జనం చేసేందుకు తరలించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


కొత్తగూడెంటౌన్: ప్రత్యేక వాహనంలో నిమజ్జనానికి భద్రాచలం బయలుదేరిన వినాయకుడు


ఇల్లెందు: మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ


టేకులపల్లి: బేతంపూడి గ్రామంలో బుజ్జి గణపయ్యలతో చిన్నారులు


కొత్తగూడెంటౌన్: రామవరంలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహం వద్ద మహిళలు


సుజాతనగర్: పూజలో పాల్గొన్న ఎడవల్లి కృష్ణ


జూలూరుపాడు: గణేష్ శోభాయాత్ర


టేకులపల్లి: తూర్పుగూడెం తండాలో అన్నదానం


పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


ఇల్లెందురూరల్: పోలారంలో...


కొత్తగూడెంటౌన్: గణేష్ విగ్రహాన్ని భద్రాచలం తరలిస్తున్న భక్తులు


టేకులపల్లి: కాలనీతండాలో...


జూలూరుపాడు: వెంగన్నపాలెం శోభాయాత్రలో భక్తులు


కొత్తగూడెంటౌన్: రామవరం సెంటర్ నుంచి గణేష్ విగ్రహంతో భద్రాచలం వెళ్తున్న భక్తులు


ఇల్లెందురూరల్: కొమరారంలో విఘ్నేశ్వరుని శోభాయాత్ర


కొత్తగూడెం ప్రకాశం స్టేడియం ఎదురు కాలనీలో..

గణేష్ నిమజ్జనానికి వర్షం అంతరాయం


శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందు: ఇల్లెందులో గురువారం గణేష్ నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. జగదాంబా సెంటర్‌లో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేసిన స్టేజీ మీదుగా ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కమిషనర్ నవీన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు హరిసింగ్ నాయక్, గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, అధికారులు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇల్లెందు సీఐ టి.కరుణాకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వినాయకుడి విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తుండగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి భారీ వర్షం కురవటంతో సంబురాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాత్రి 8 గంటలకు ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ డీవీ హారతి వెలిగించి శోభాయాత్రను ప్రారంభించారు.

చరణ్‌పై కేసులను ఎత్తివేయాలి



జూలూరుపాడు: వీరభద్రాపురంలో నిరసన తెలుపుతున్న ప్రజాపంథా పార్టీ నాయకులు

ఇల్లెందు: ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై పెట్టిన ఉపా కేసును ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి నాయిని రాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని భగత్‌సింగ్ సెంటర్‌లో చరణ్‌పై ప్రభుత్వ చర్యలను నిరసించారు. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంఘాలపై ఉపా చట్టం, రాజద్రోహం కేసులు పెట్టి ప్రశ్నించే వారిని నిర్బంధించడం దుర్మార్గం అన్నారు. బుర్ర వెంకన్న, సుభాష్, చంద్రబోస్, శ్రీరాంకోటయ్య, పృథ్వీ పాల్గొన్నారు.

జూలూరుపాడు: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై పోలీసులు పెట్టిన కేసులను ఎత్తి వేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం వీరభద్రాపురంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బానోత్ ధర్మా, వై.గోపాల్‌రావు, ఎం.కృష్ణయ్య, లింగాల వీరభద్రం, వెంకటేశ్వర్లు, లక్ష్మి, నరేష్, సుజాత పాల్గొన్నారు.

ఓసీ నిర్వాసితులుగా గుర్తింపు ఇవ్వండి

ఇల్లెందు: సింగరేణి ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని పరిమితం చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని మండలంలోని విజయలక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ భూపేష్‌నగర్ ప్రజలు గురువారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. జేకే ఓసీ నిర్వాసిత ప్రాంతాన్ని విజయలక్ష్మీనగర్‌లో పూర్తిగా, తిలక్‌నగర్‌లో పాక్షికంగా గుర్తించిన అధికారులు మిగతా ప్రాంతాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఓసీలో చేపట్టే బ్లాస్టింగ్‌ల కారణంగా తమకు ఎదురయ్యే నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి ఉననతాధికారులతో చర్చించి తమకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి ఉన్నతాధికారులు, ప్రభావిత ప్రాంత ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చందావత్ రమేష్‌బాబు, విజయ్, వంశీ, రమేష్, అజయ్, శ్రీను, రత్నాకర్, నాని, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు, ఏరియర్స్ చెల్లించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): మధ్యాహ్న భోజన కార్మికులకు జీఓ 8 ప్రకారం పెంచిన వేతనాలు, ఏరియర్స్ చెల్లించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని కామేష్ సందర్శించి పార్టీ తరఫున మద్దతు ప్రకటించారు. మాట్లాడుతూ.. కార్మికులకు పెంచిన వేతనాలు, ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ కేటాయించాలన్నారు. వంట సరుకులతోపాటు గ్యాస్ సిలిండర్లు, వంటపాత్రలు, గుడ్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జునరావు, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్ప, మంగ తదితరులు పాల్గొన్నారు.


కార్మికులకు మద్దతు తెలుపుతున్న కామేష్

ఘనంగా భగత్ సింగ్ జయంతి



జూలూరుపాడు: భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


పాల్వంచరూరల్: గురుకుల కళాశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

జూలూరుపాడు: భగత్ సింగ్ జయంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్ కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోడా అభిమిత్ర, పవన్, పృథ్వీ, జోష్, చరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల (సీఓఈ) లో గురువారం భగవత్‌సింగ్, గుర్రం జాషువాల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ధనలక్ష్మి, మేరమ్మ, ఉదయ్, ఎంవీ.రెడ్డి, బాబూరావు, లోహిత్, రంజిత్, మనోజ్, జస్వంత్ శ్యామ్, ఎం.భరత్, జి.సృజన, రేశ్వంత్‌సాయి, కె.శ్రీనివాస్, రవికుమార్, వెంకటేశ్వర్లు, శేషయ్య, సంజయ్, అశోక్, పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి


మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

సింగరేణి(కొత్తగూడెం): మనకు అన్నం పెట్టే ఏ సంస్థలోనైనా విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో పనిచేయటమే కాకుండా అదే సమయంలో ఆయా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కొత్తగూడెం పట్టణ వన్ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సింగరేణి కాలరీస్ ఎస్అండ్‌పీసీ ట్రెనింగ్ సెంటర్‌లో జరుగుతున్న శిక్షణ తరగతులకు గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సెక్యూరిటీ గార్డులకు ఇండియన్ పీనల్ కోడ్, క్రైమ్స్ అండ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం సింగరేణి ప్రాంతంలో జరిగే దొంగతనాల వివరించి, ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

బీసీలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

కొత్తగూడెంరూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీలకు కేటాయించాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. బస్టాండ్ సమీపంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పేదలకు 75 గజాలు స్థలం ఇచ్చామని చెప్పుకుంటున్నారని, ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే, అతని కుమారుడు భూ దందలు చేస్తున్నారని, కమీషన్లు లేనిదే దళిత బంధు, బీసీ బంధు లబ్ధిదారులకు చేరడం లేదని ఆరోపించారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నియోజకవర్గంలోని విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వచ్చిన వెంటనే పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, వెంకటేశ్వర్లు, అంతోటిపాల్, డాక్టర్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించండి

సింగరేణి(కొత్తగూడెం): ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్ పార్క్ ఎదుట సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరసన శిబిరాన్ని కూనంనేని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పాలనలో ఏ ఒక్క ఉద్యోగి సంతోషంగా లేరని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఏళ్ల తరబడి ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటోందని విమర్శించారు. కనీస వేతనాలు చట్టబద్ధ హక్కుల అమలు కోసం ముఖ్యమంత్రి హామీ నెరవేర్చాలని అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లెనా లేదన్నారు. కనీసం చర్చలకు పిలిచి వారి సమస్యలు తెలుసుకోవాలన్న కనీస జ్ఞానం కేసీఆర్‌కు లేకపోవటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మెలను నివారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, డి.వీరన్న, అంగన్‌వాడీ, ఆశా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

టేకులపల్లి: 18 రోజులుగా టేకులపల్లి తహసీల్ ఎదుట అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గురువారం ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సీహెచ్ సీతామహాలక్ష్మి మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ టీచర్‌గా పర్మనెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో వై.ఇందిర, కొండపల్లి శకుంతల, అయిత శ్రీరాములు, సోని, వై.పద్మావతి, వి.సంధ్యారాణి, ఎస్.విజయలక్ష్మి పాల్గొన్నారు.

జూలూరుపాడు: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ–ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ చీపుర్లతో రోడ్డు ఊడ్చి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా లలిత, సీఐటీయూ మండల అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, విద్య, ఆదిలక్ష్మి, పుల్లమ్మ, లక్ష్మి, నాగమణి, భవానీ, సుజాత, శివకుమారి, అమీనా, విజయ, సీతాలక్ష్మి, చంద్రకళ, పార్వతి, శారద తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 18వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ దీక్ష శిబిరంలో వంటావార్పు చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ నబి, వెంకటమ్మ, ఫాతిమా, మమత, నాగలక్ష్మి, వసంత, దీప్తి, కారం పద్మ, వనజ, అంజమ్మ, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.


ఇల్లెందురూరల్: దీక్షా శిబిరం వద్ద వంటావార్పులో అంగన్‌వాడీ ఉద్యోగులు


టేకులపల్లిలో అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి


జూలూరుపాడు: రోడ్డు ఊడుస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్